# అధికారుల వనభోజనం.. ప్రజలకు ఇబ్బంది కరం!!?





**– స్తంభించిన సేవలు ఇబ్బందులు పడిన లబ్ధిదారులు!!??**
**– ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రజలకు శాపం**

గాయత్రి వార్తలు

ప్రభుత్వ సేవలు ప్రజలకు సత్వరంగా అందాలనే లక్ష్యంతో గత వైసిపి ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు. సిబ్బంది పనివేళలలో లబ్ధిదారులకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందించాల్సి ఉండగా వన సమారాధన పేరుతో పని దినాల్లో మూకుమ్మడిగా వన సమారాధనకు వెళ్లిపోవడంతో సచివాలయ పరిధిలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని 23 పంచాయతీలకు గాను 13 సచివాలయాలు సేవలు అందిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగులకు వన



సమారాధన కార్యక్రమానికి వెలుసుబాటు కల్పించడంతో సిబ్బంది ఆదివారం పూట వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం మాని పని దినమైన బుధవారం వన సమారాధనకు తరలి వెళ్ళిపోయారు. ఈ విషయం తెలియని అనేకమంది ప్రజలు సచివాలయాలకు వివిధ పనులపై వచ్చి సిబ్బంది లేకపోవడంతో తిరిగి వెళ్లిన సంఘటనలు దర్శనమిచ్చాయి. అనకాపల్లి జిల్లాలోని కొన్ని మండలాలు ఆదివారం పూట వన సమారాధన ఏర్పాటు చేసుకోగా, విమాడుగుల చీడికాడ మండలంలోని మండల ప్రజా పరిషత్ అధికారులు బుధవారం వన సమారాధనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సిబ్బంది వన సమారాధనకు తరలి వెళ్ళిపోయారు. ఈ విషయం తెలియని అనేకమంది లబ్ధిదారులు ప్రభుత్వ సేవలు అందక అనేక అకచాట్లు పడ్డారు. ప్రతి సచివాలయంలో ఒక్క విఆర్వో తప్ప మిగిలిన సిబ్బంది ఎంత మూకుమ్మడిగా ప్రకృతి ఒడిలో వన సమారాధన ఏర్పాటు చేసుకొని ఆనందంగా గడిపేందుకు తరలి వెళ్లారు. అయితే ఈ విషయమై జిల్లా పంచాయతీ అధికారి నీ ఫోనులో సంప్రదించగా ప్రభుత్వం వెలుసుబాటు కల్పించిందని అందుకే వన సమారాధన ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అయితే అధికారులు సెలవు దినంలో వన సమారాధన ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు ఇబ్బంది ఉండదని, పని దినాల్లో సడన్ గా సచివాలయాలకు తలుపులు వేసేస్తే తెలియక వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు ఇబ్బంది పడకూడదని ఏర్పాటు చేసిన సచివాలయాల ద్వారా ఇటువంటి ఇబ్బందులు కల్పిస్తే ప్రజల పరిస్థితి ఏంటని, ఇప్పటికైనా అధికారులు ఆలోచించి సెలవు దినాల్లో ఇటువంటి వన సమారాధనలు ఏర్పాటు చేసుకోవాలని పలువురు ప్రజలు అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

# కలెక్టర్ గారు క్వారీ ప్రభావత గ్రామాల్లో ఒకసారి సందర్శించండి

**– డెవలప్మెంట్ మినరల్ ఫండ్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**
**– మాడుగుల ప్రజలకి చేరువ ప్రతినిధి**

గాయత్రి వార్తలు

అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఒక్కసారి క్వారీ ప్రభావిత ప్రాంతాలను పర్యటించాలని గిరిజన మహిళలు బుధవారం కలుషిత నీరు పట్టుకొని నిరసన చేపట్టారు. అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలం అవురువాడ పంచాయతీ చిన్న గొర్రెగెడ్డ రెవిన్యూ పరిధిలో చిన్న గొర్రెగెడ్డ గ్రామంలో 28 కొండదొర చెందిన ఆదివాసి గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నాము. మా గ్రామం చుట్టూ పాలరాతి గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీల ప్రారంభించి నేటికీ 15 సంవత్సరాలు అవుతున్నాయి. డెవలప్మెంట్ మినరల్ ఫండ్ నిధులు గిరిజన ప్రాంతంలో ఎక్కడా ఖర్చు పెట్టలేదు. మా గ్రామంలో రెండు బోర్లు ఉన్నాయి. ఈ రెండు బోర్లు నుండి వచ్చి నీరు కలుషితం నీరే వస్తుంది. ఈ నీరు తాగడం వల్ల తరచూ అనారోగ్యం గురవుతున్నాము. దీనివల్ల మేము జీడిమామిడి తోట్లపై ఆధారపడి జీవిస్తున్నాము. అనారోగ్యం సమస్యల కోసం ప్రైవేటు వ్యాపారస్తులు వద్ద అధిక మొత్తంలో వడ్డీలు తెచ్చుకొని మా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాము. ఇప్పటికీ క్వారీ అనుమతుల కోసం పర్యావరణ అనుమతులు ఇవ్వాలి రెవిన్యూ గ్రామంలో పర్యావరణ అనుమతులు సభలు పెట్టకుండా. దూరం ఉన్న పంచాయతీలో గ్రామసభలు పెట్టడం వల్ల మా ఆదివాసులు కష్టాలు చెప్పడానికి వీలు కావడం లేదు. దీంతో అధికారులు వచ్చి కమ్యూనిటీ హాల్ కడతాం. మెడికల్ క్యాంపులు పెడతాం రోడ్డుపక్కల మొక్కలు పెంచుతాం అని చెప్పి



వెళ్ళిపోతున్నారు. కనీసం మా ప్రాంతంలో ఒక పది గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఒక్క క్వారీ కూడా మంచినీళు కోసం ఆ క్వారీలు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకొని పరిస్థితి ఇప్పటికైనా అధికారి యంత్రాంగం మా గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీరు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ని వేడుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై నర్సీపట్నం ఆర్డిఓ కి వినతి పత్రం ఇచ్చామన్నారు. పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలుషితం నీరును వాటర్ బాటిల్లో నింపి అనకాపల్లి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారి రాము

గాయత్రి వార్తలు

మండలంలో రావులకొల్లు, ఉప్పలదిన్ని గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది. వి రాము మాట్లాడుతూ రబీ సీజన్లో మళ్ళీ రైతులకు సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు హాజరు వుతారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ లో రైతులకు శనగ విత్తనాలు 25శాతం రాయితీతో క్వింటాల్ రూ.5850.00 (రైతు కట్టవలసినది)చొప్పున %ఖూాఖ% 2 మరియు %జీ+% 11 అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పేర్లు నమోదు చేసి, నగదు చెల్లించినచో మీ గ్రామాలలో పంపిణీ చేస్తామని తెలియజేసారు. శనగ వేసే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని ట్రై కోడెర్మా విరీడి పొడర్ 8గ్రాములు లేదా విటా వాక్స్ పవర్ 1.5గ్రాములు లేదా టేబుకొనజోల్ 1.5గ్రాములు ఒక కేజీ విత్తనానికి





కలిపి పట్టించి వేసుకోవడం ద్వారా వేరు కృళ్ళు తెగులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు అలాగే రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, అలాగే డి ఏ పి అన్ని రకాలు ఒకటేనని , అన్నింటిలో నత్రజని, భాస్వరం ఒకే మోతాదులో ఉంటాయి అని రైతులు అపోహ చెందవద్దని తెలిపారు.పొగాకు నారు మడులను పరిశీలించి రైతులు ఎవరూ నల్ల బెర్లి పొగాకు సాగు చేయకూడదు అని,సాగు చేసినచో వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడునని తెలియజేసారు, అలాగే తెల్ల బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు. పొన్నలూరు పశు వైద్యఅధికారి పి.శివరామక్రిష్ణ మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 7% వడ్డీతో రైతులకు2 రెండు లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చునని, తెలిపారు.పశువులకు ఎదకు వచ్చినపుడు లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి 98% ఆడ దూడలు జన్మించే విధంగా కేవలం 150 రూపాయలకే వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.. వీటితోపాటు పశువుల భీమా, గోకులం షెడ్లు మరియు 50%రాయితీ తో పశు వుల దానా వంటి వివిధ పథకాల గురించి వివరించారు.పై కార్యక్రమంలో రావులకొల్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీకాంత్,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.నాగమల్లేశ్వర రెడ్డి, ఉప్పలదిన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్.ఇమ్రాన్ నజీర్ గ్రామ పశు వైద్య సహాయకులు షేక్.మోబీన మరియు రెండు గ్రామాల పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

గాయత్రి వార్తలు




నారాయణ స్కూల్లో నర్సరీ, %ఱా%-1 మరియు%ఱా%-2 విద్యార్థుల కోసం ఎస్ ఎల్ సి ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు షేక్ గయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన చిన్న వయసులో విద్యార్థులలో ధైర్యం స్పష్టత ఆత్మ నిబద్ధత పెంపొందిస్తాయని కొనియాడారు. వారు మంచి వ్యక్తిత్వంతో సమాజానికి సేవ చేసే పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. పాఠశాల ఆరంభం నుండి ఇప్పటివరకు జరిగిన పాఠ్యాంశాలు సంబంధించిన విషయాలను తరగతి గదులలో ప్రదర్శించడం జరిగినది. పిల్లలు తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు ఎంతో ఉత్సాహంగా సమాధానం చెప్పడం జరిగింది. ఆ చిన్నారులు చెప్పిన జవాబులను విన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందంతో పరవశించిపోయారు తల్లిదండ్రులు కూడా వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో మరియు వారి యొక్క మేధస్సు ఎలా ఉందో అర్థమవుతుంది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రామిరెడ్డి, క్లస్టర్ ప్రిన్సిపాల్ పి విజయలక్ష్మి జోనల్ కోఆర్డినేటర్ పి.షంషాద్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... యర్రమోతు శ్రీనివాసులు

**– పశు పోషకులకు 50 శాతం సబ్సిడీతో పశు దాన పంపిణీ...**



గాయత్రి వార్తలు

మండల కేంద్రమైన మర్రిపూడి పశువైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ మంచికల మణి శేఖర్ అధ్యక్షతన పశు దాన పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిపూడి సోసైటి త్రిమన్ కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని సబ్సిడీ ద్వారా రైతు పశు పోషకులకు దాన అందజేయడం సంతోషంగా ఉందన్నారు,ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి గొంటు హనుమ రెడ్డి,పశు వైద్య శాఖ సిబ్బంది,ఎన్.శ్రీ మన్నారాయణ, గోపాలమిత్ర పోతురాజు, సీహెచ్.కార్తీక్,పాడి రైతులు తతితరులు పాల్గొన్నారు.

# మస్తాన్ షరీఫ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



గాయత్రి వార్తలు

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన 9 వ వార్డు కె ఎస్ ఎస్ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్ ని ఎమ్మెల్యే డా:ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వేగంగా కోరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన రైతు

గాయత్రి వార్తలు



చోడవరం మండలం గౌరీపట్నం చెందిన రైతు పాము కాటుకు గురయ్యారు, మంగ రామారావు (40) అనే రైతు మంగళవారం రాత్రి పంట పొలంలోకి నీరు కట్టడానికి వెళ్ళగా పాము కాటు వేసినది అక్కడ దగ్గర్లో ఉన్న స్థానికులు వెంటనే చోడవరం ప్రభుత్వాసుపత్రి కి తరలించడంతో ప్రాణాపాయం తప్పినది, ప్రస్తుతం రైతు కోరుకుంటున్నాడు. వ్యవసాయ పొలాల్లో పాములు అధికంగా తిరుగుతున్నాయని దీనివల్ల అనేక చోట్ల పాముకాటుకు గురవుతున్నారని ఈ ప్రాంత రైతుల తెలిపారు.